క్లుప్తంగా

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ విఠల్ హాజరై, మాట్లాడారు. 1999 జూలై 26న కార్గిల్ నుంచి పాకిస్తాన్ సైనికులను, ఉగ్రవాదులను తరిమికొట్టి విజయం సాధించిన సందర్భంగా విజయ్‌దివస్‌ను జరుపుకుంటున్నామన్నారు. కార్గిల్ యుద్ధంలో 526మంది భారత సైనికులు అమరులు అయ్యారని వారు గుర్తుచేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పాతరాజు శ్రీనివాస్, ఉపన్యాసకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, మనోహర్, అనిత పాల్గొన్నారు.

పీఎంకేఎస్ నిధి రైతులందరికీ ఇవ్వాలి



దోమకొండ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎంకేఎస్ఎన్)' పథకం డబ్బులు రైతులందరికి అందజేయాలని మాజీ జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ కోరారు. మండలకేంద్రంలో శనివారం ఆయన స్థానిక నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. 2018 వరకు పాస్‌బుక్ ఉన్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్ డబ్బులు అందజేస్తున్నారని, నూతనంగా భూమి కొనుగోలు చేసి రైతులకు అంద డం లేదన్నారు. నాయకులు అనంతరెడ్డి, తాటిపల్లి శ్రీకాంత్, సీతారాం మధు, కదిరే గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే ఎల్లారెడ్డి అభివృద్ధి



సదాశివనగర్(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు నాయకత్వాన ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ సీడీసీ చైర్మన్ మహ్మద్ ఇర్షాదొద్దీన్ అన్నారు. మండలంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ ఇటీవల లింగంపేట్‌కు వచ్చి దళితులపై మొసలి కన్నీరు కార్చడం సిగ్గుచేటన్నారు. ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన అభివృద్ధి ఏమిటో కేటీఆర్ వస్తే చూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుపై పిచ్చి కూతలు కూస్తే సహించేది లేదని హెచ్చరించారు. నాయకులు బంటు భూమేశ్, నరేందర్ రెడ్డి, సంకరి రాజలింగం, సంజీవరెడ్డి, షేక్ వసీం పాల్గొన్నారు.

సాహు మహారాజ్ కృషి ఫలితంగానే రిజర్వేషన్లు



కామారెడ్డి అర్బన్: దేశంలో రిజర్వేషన్లకు పునాది వేసింది ప్రజా స్వామ్యవాది, కోల్హాపూర్ రాజు ఛత్రపతి సాహు మహారాజ్ అని, ఆయన కృషి ఫలితంగానే నేడు బీసీ, ఎస్సీ,ఎస్టీ, మహిళలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ అన్నారు. 1902 జూలై 26న ఆయన రిజర్వేషన్లు మొట్టమొదటిసారిగా అమలు చేయడంతో శనివారం కళాశాలలో రిజర్వేషన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అధ్యాపకులు రాజేందర్, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, బాలాజీ, రవికుమార్, సత్యం, మల్లేష్, అంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



బాన్సువాడ: బీర్కూర్ గ్రామానికి చెందిన దళిత మహిళను మోసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీర్కూర్ ఎస్సీ కమ్యూనిటీ భవనంలో శనివారం వారు మాట్లాడారు. బీర్కూర్ గ్రామానికి చెందిన నర్ర సాయిలు అనే వ్యక్తి దళిత మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి 16 ఏళ్ల సహజీవనం చేశాడని, వీరికి బాబు జన్మించాడని అన్నారు. ప్రస్తుతం ఆ మహిళతో అతడు ఎలాంటి సంబంధం లేదని మోసం చేశాడని అన్నారు. బాధిత మహిళకు న్యాయం జరిగే అందోళనలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు బంగారు మైశయ్య, సాయిలు, నర్సింలు, ప్రశాంత్, బాబాయ్య, బాలు, విశాల్, గంగారం, మధు, శంకర్, బాల్‌రాజ్, బాధితురాలు ఉన్నారు.



తాడ్వాయి మండలం కన్‌కల్-దేమికలాన్ వద్ద వాగును పరిశీలిస్తున్న పోలీసులు, అధికారులు



సదాశివనగర్ మండలం అమర్ల బండ వాగును పరిశీలిస్తున్న పోలీసులు



గుర్జాల్ వాగు వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వరద

ఎడతెరిపి లేని వాన



మెంగారంలో అలుగు పారుతున్న ఊర చెరువు



సంతాయిపేట్ భీమేశ్వర వాగు వద్దకు వెళ్లకుండా ట్రాక్టర్‌ను అడ్డుగా పెట్టిన పోలీసులు



లింగంపల్లి(ఖుర్దు) వద్ద ప్రవహిస్తున్న పాములవాగు



లింగంపేట మండలం మడికట్లలో నిలిచిన నీరు

సాక్షి నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా రెండురోజులుగా వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. దీంతో పలు మండలాలు, గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండు కుండలా మారాయి. వరద నీటితో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు మండలాల్లో వాగులు వంతెనల పైనుంచి పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, రెవెన్యూ అధికారులు సూచించారు. శనివారం ప్రమాదకరంగా ఉన్న వాగులను, బ్రిడ్జిలను, అలుగులను పరిశీలించారు. నస్రుల్లాబాద్ మండలంలో శుక్రవారం రాత్రి 30.12మి.మీ వర్షపాతం నమోదు అయినట్లు తహసీల్దార్ సువర్ణ తెలిపారు. బాన్సువాడ మండలంలోని లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. రామారెడ్డి మండలంలోని గంగమ్మ వాగుపై బ్రిడ్జి నిర్మాణ దశలో ఉండగా, సర్వీస్ రోడ్డు మీదుగా ప్రయాణాలు కొనసాగుతున్నాయి. వర్షాలు కురవడంతో సర్వీస్ రోడ్డు కుంగిపోవడంతో అధికారులు రోడ్డును మూసివేశారు. లింబూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండంతో డోంగ్లీ మండలంలోని లింబుర్ వాడికి రాకపోకలు నిలిచిపోయాయి. బోర్లం జెడ్పీహైస్కూల్ ఆవరణలో వర్షపునీరు చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.



తాడ్వాయి మండలం కరడ్‌పల్లిలో కూలిన ఇంటి గోడ..



బోర్లం జెడ్పీహైస్కూల్ ఆవరణలో చేరిన వర్షం నీరు



గంగమ్మ వాగు రోడ్డును మూసివేస్తున్న పోలీస్, రెవెన్యూ అధికారులు



మహమ్మద్ నగర్ మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న సింగితం వాగు..



లింబుర్ వాగు పారడంతో లింబుర్ వాడి వెళ్లలేకపోతున్న విద్యార్థులు, గ్రామస్తులు



ఎల్లారెడ్డిలో శిథిలావస్థ ఇళ్లలో ఉంటున్న వారికి అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు



పొల్కంపేట వాగును పరిశీలిస్తున్న అధికారులు



మత్తడి దూకుతున్న మిర్జాపూర్ ఊర చెరువు

ఆధ్యాత్మికం

వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని వేంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో స్వామి వారికి పల్లకీసేవ నిర్వహించారు.

ఆది బసవేశ్వరాలయంలో..



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం గ్రామంలో స్వయం భూలింగంగా ప్రసిద్ధిగాంచిన ఆది బసవేశ్వర ఆలయంలో శ్రావణమాస తొలి శనివారం సందర్భంగా ఆలయ పీఠాధిపతి సద్గురు సోమలింగ శివాచార్యా మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్‌రెడ్డి, ఆలయ పూజారి శ్రీధర్‌పంతులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భజన కీర్తనలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శ్రావణ మాసం సందర్భంగా నిత్య భజన కార్యక్రమం కొనసాగుతుంది. నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి శావణ మాసంలో నెల రోజులపాటు నిత్య భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సమాచారం..

రెండు రోజులు తాగునీటి సరఫరా నిలిపివేత

బిచ్కుంద(జుక్కల్): జుక్కల్ నియోజక వర్గంలోని అన్ని మండలాలకు రెండు రోజుల పాటు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బిచ్కుంద మున్సిపల్ కమిషనర్ ఖయ్యుం ఒక ప్రకటనలో అన్నారు. మిషన్ భగీరథ అధికారులు ఆదివారం నుంచి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో నేడు, రేపు రెండు రోజులు తాగునీటి సరఫరా నిలిచిపోతుందని ప్రజలు గమనించాలని కోరారు. మండల కేంద్రంలో ఎక్కడైన లీకేజీలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే మరమ్మతులు చేస్తామని ఆయన తెలిపారు.

బీబీపేటలో నేడు కంటి వైద్య శిబిరం

బీబీపేట: మండల కేంద్రంలోని వాసవి క్లబ్ సహకారంతో డా. బచ్చు కృష్ణమూర్తి అధ్వర్యంలో నేడు వాసవి క్లబ్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి పరీక్షల అనంతరం అవసరమున్న వారికి మందులు ఇవ్వడంతోపాటు ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించబడుతుందని వారు తెలిపారు.

సంక్షిప్తం

నేడు శనేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠాపన

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ సమీపంలోని జయదుర్గా వైద్యనాథేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠాపన ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. శనిసింగనాపురం వెళ్లలేని భక్తులకు స్థానికంగా అందుబాటులో శనీశ్వరుడిని ప్రతిష్ఠిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని బాలికల వసతి గృహంలో శనివారం సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. కొంత మంది విద్యార్థినుల రక్తనమూనాలను సేకరించారు.

రాజంపేట: మండల కేంద్రంలోని కేజీబీవీలో రాజంపేట వైద్యాధికారి విజయ మహాలక్ష్మి శనివారం విద్యార్థినులకు సీజన్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

నియామకం



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మోతె కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా ఎల్లాల రాజిరెడ్డిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు. ఈమేరకు రాజిరెడ్డికి నియామక పత్రం అందజేసినట్లు శనివారం తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



మాచారెడ్డి: పాల్వంచ మండలం భవానిపేట గ్రామానికి చెందిన గంగని స్వామి చిన్న కూతురు భౌతిక(9) అనారోగ్యానికి గురైంది. వారిది పేద కుటుంబం కావడంతో చికిత్స కోసం జిల్లా మాదిగ సేవా సమితి ఆధ్వర్యంలో రూ. 12వేల ఆర్థిక సహాయం అందజేశారు.

30న పీఎంపీ, ఆర్ఎంపీల జిల్లా సమావేశం

కామారెడ్డి అర్బన్/లింగంపేట(ఎల్లారెడ్డి): పీఎంపీ, ఆర్ఎంపీల జిల్లా సమావేశం ఈనెల 30న కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శ్రీనివాస కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు నిజ్జన విఠల్, అశోక్, బుచ్చిరెడ్డి, గోపాల్‌రావు, మాణిక్యంలు తెలిపారు. సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్లు ప్రతినిధులు తెలిపారు. శనివారం ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానించారు.

ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్‌కు మాతృ వియోగం



భిక్కనూరు: రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్ముల తిరుమల్ రెడ్డికి మాతృ వియోగం కలిగింది. అతడి తల్లి లింగమ్మ (90) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, శనివారం స్వగ్రామంలో మృతిచెందింది. సాయంత్రం అంత్యక్రియలను నిర్వహించారు. పలువురు నేతలు, న్యాయవాదులు అంత్యక్రియల్లో పాల్గొని, కన్నీటి వీడ్కోలు పలికారు.

దేశ రక్షణలో యువత ముందుండాలి



భిక్కనూరు: దేశ రక్షణలో యువత ముందుండాలని మండలంలోని పెద్దమల్లారెడ్డి ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రసన్న దేవి అన్నారు. పాఠశాలలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం యువకులు ఆర్మీలో చేరాలని తెలిపారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో అడ్మిషన్ల సంఖ్య పెంచాలి



అధ్యాపకులతో మాట్లాడుతున్న షేక్ సలాం

బాన్సువాడ రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకులు సమీప గ్రామాల్లో ప్రచారం చేపట్టి, మరిన్ని అడ్మిషన్లు పెంచడానికి కృషి చేయాలని ఇంటర్ విద్యాశాఖ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం సూచించారు.బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన తనిఖీ చేసి, అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, సౌకర్యాల గురించి గ్రామీణ విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఇప్పటికే కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. ఖచ్చితంగా టీఎల్ఎం వినియోగించాలని, డిజిటల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. త్వరలోనే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి వారి సూచనలతో కళాశాలలో విద్యాప్రమాణాలు మెరుగుపర్చడానికి కృషి చేయాలన్నారు.

బరంగెడ్గి పాఠశాల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..



విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

బాన్సువాడ: బీర్కూర్ మండలం బరంగెడ్గి ఉన్నత పాఠశాలను శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించారు. బరంగెడ్గి ఉన్నత పాఠశాలలో ఊరుస్తున్న తరగతి గదులపై సాక్షి దినపత్రికలో ఇటీవల కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన సబ్ కలెక్టర్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న తరగతి గదుల కొరతను విద్యార్థులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంఈవో వెంకన్న సెలవులో ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. హెచ్ఎం అశోక్ కూడా సెలవులో ఉండడంతో సబ్ కలెక్టర్ ఆరా తీసారు. పాఠశాల తరగతి గదుల కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తామని సబ్ కలెక్టర్ అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాలకు వచ్చి సబ్ కలెక్టర్‌కు పాఠశాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. పాఠశాల సమస్యలను ప్రచురించిన సాక్షికి గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం



తలమడ్లలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేస్తున్న మద్ది చంద్రకాంత్ రెడ్డి



నందివాడ గ్రామంలో..



కాటేపల్లి తండాలో..



బొల్లక్‌పల్లి గ్రామంలో..

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి
- పలు గ్రామాల్లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల అందజేత

రాజంపేట: పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. రాజంపేట మండలంలోని తలమడ్ల, ఆరేపల్లి, శివాయిపల్లి పొందుర్తి గ్రామాలలో శనివారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, యూత్ అధ్యక్షులు క్రిష్టారావ్, ఆర్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని నందివాడ, ఎర్రాపహాడ్, ఎండ్రియాల్, చందాపూర్, సంగోజివాడి, చిట్యాల, కృష్ణాజివాడి, దేవాయిపల్లి తదితర గ్రామాలలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు షౌకత్ అలీ, గైని శివాజీ, లక్ష్మన్ చారీ, రాజీవ్‌కుమార్, మహెందర్‌రెడ్డి, శ్యాంరావు, గంగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని కాటేపల్లి తండాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్ పంపిణీ చేశారు. నాయకులు మొహిద్దిన్ పటేల్, గంగాగౌడ్ పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్): మండలంలోని బొల్లక్‌పల్లి గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు, నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, శ్రీరాములు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం



బీబీపేటలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



భిక్కనూరులో..



కామారెడ్డిలో సీఐ నరహరికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీబీపేట/కామారెడ్డి టౌన్/రాజంపేట/భిక్కనూరు: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఎంపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈసందర్భంగా శనివారం జిల్లాలోని పలు మండలాల్లో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. అనంరం కౌశిక్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజంపేట మండలం పొందుర్తి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కౌశిక్‌రెడ్డి సీఎంపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కౌశిక్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు పండ్ల రాజు, సుతారి రమేష్ పాత రాజు, భూమాగౌడ్, ఐరెని సందీప్‌కుమార్, గోనె శ్రీనివాస్, అశోక్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, యాదవ రెడ్డి, కృష్ణారావ్, అంకం రాజు పాటిల్, గంగా కిషన్, సుదర్శన్, వెంకటేష్, దయాకర్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.